# తలమ్ముకున్నవాడు

-డి. సుజాతాదేవి.

రాము కళ్ళు తెరిచేసరికి ఒళ్ళు పులకరించే దృశ్యం కనబడింది. అది తమ ఇంటి అరుగే! అమ్మ వాకిట్లో ముగ్గుపెడుతున్నది. చెల్లి, తమ్ముడు అవతల అరుగు మీద ఏదో పుస్తకం కోసం కీచులాడు కుంటున్నారు. చెరువు నుండి నీళ్ళ బిందెలు భుజాలమీద కెత్తుకుని ఆడవాళ్ళు, కావిళ్ళతో మగవాళ్ళు నీళ్ళు తీసుకెళ్తున్నారు. పక్కింటి మంగమ్మత్త కూతురు పదిరోజుల పసివాడు గుక్కపెట్టి ఏడుస్తుంటే జోలపాట పాడుతోంది. చెట్ల మీద పక్షులు చేసే రకరకాల ధ్వనులు విన సొంపుగా వున్నాయి.

హుషారుగా లేచి కూర్చున్నాడు రాము. చెరువు మీద నుంచి వచ్చిన చల్లనిగాలి ఒళ్ళంతా నిమిరింది. నీళ్ళెత్తుకెళ్తున్న సీతమ్మొదిన రామూమీద నీళ్ళు చిలకరించింది. "ఏంటి రామూ తెల్లగా తెల్లారింది. ఇంకా నిద్రేనా. అక్కడ కూడా ఇలాగే లెగుస్తున్నావా?" అంది వేళాకోళంగా.

"తలమ్ముకున్నాక ఇట్టా లెగిస్తే కుదురుద్దామ్మా! ఏదో ఆళపున్నెమా అని పదిరోజులు పంపించా రింటికి" అంది రామూ తల్లి వెంకమ్మ.

"ఆ! పొద్దెక్కేదాకా పొడుకోడానికా అక్కడి కెళ్ళింది! డబ్బు మూటగట్టుకోవాలి, కొడుకింటో ఉండాలంటే ఎట్టా?" అంటూ పార్వతి వెళ్ళి పోయింది.

"ఒట్టి చుప్పనాతి మూక" అని వెంకమ్మ గొణుక్కుంది. రాము లేచి అరిచేతులతో ముఖాన్ని రుద్దుకుంటూ గోడలో బిగించి ఉన్న అద్దం ముక్కలో ముఖం చూసుకున్నాడు. తల మాసింది. జుట్టు చెవులను కప్పేస్తుంది. ఏంట్రోయి ఆ పూరి ఫేషనా అని సాంబు, గోపాలం వెక్కిరించారు కూడా. కత్తి రేయించుకోవాలి అనుకుంటూ జుట్టు పైకి తోసుకుంటూంటే 'తలమ్ముకున్నాక పొద్దెక్కి లెగిస్తే కుదురుద్దా' అన్న అమ్మ మాటలు గుర్తొచ్చినై. తలమ్ముకోడమంటే ఏమిటో అర్థం కాలేదు రామూకి. తనని ఆ అయ్యగారితో పంపిస్తూ తండ్రి అన్న మాటలు ప్రతిరోజూ గుర్తొస్తాయి రామూకి.

"జాగ్రత్తగా పనిచేసుకోరారే? నువ్వు ఎదవేషా లేశావంటే అయ్‌గారి దగ్గర తలెత్తుకోలేను" అన్నాడు.

అంటే తలంటే విలువ. తలదించుకోడం అవ మానం అని అర్థమైంది రామూకి. మరి తలమ్ము కోడమో! ఊళ్ళో చాలామంది పిల్లల్లా పలకా బలపం పట్టుకుని తెల్లబట్టలు వేసుకుని బళ్ళోకి వెళ్ళాలని సరదా ఉండేది చిన్నప్పుడు. కొన్నాళ్ళు వెళ్ళాడు కూడా. కాని ఒకటో తరగతి దాటకుండానే ఇంటి పనుల్లో ఇరుక్కుపోయాడు. గొడ్ల సావిడి శుభ్రం చేయడం. వాటికి గడ్డివేయడం, కుడితిలో తౌడు కలపడం, నీళ్ళు తేవడం, చేలోకి అన్నం తీసుకెళ్ళడమే కాక అయ్యగారి గొడ్లపాక వరకూ వెళ్ళాయి ఆ పనులు. "బడిలేదూ పాడు లేదు. పదపద అయ్యగారి దగ్గరుంటే నాలుగు పనులబ్బు తాయి." అని లాక్కెళ్ళాడు తండ్రి. అలా ఎనిమి దేళ్ళప్పుడే వాడి చిన్ని చేతుల శక్తికి విలువ కట్టారు. అయ్‌గారి గొడ్లపాకలో వాడి గొంతు మూగ బోయింది. నాలుగేళ్ళు వాటితోపాటే బతికాడు. ఎప్పుడైనా ఆ దొరమ్మట నడిచేటప్పుడు బడిగంట వినబడితే మాత్రం ఏడుపువచ్చేది. కాస్త కాస్త గుర్తున్న ఒంపు సొంపుల తెలుగు అక్షరాలు, అంతులేని అర్థాలను దాచుకున్న అక్షరాలు జిలేబీ చుట్టల్లా ఊరించేవి. అ అమ్మలా వుంటుందనీ ఎ ఎద్దు కొమ్ములా ఉంటుందనీ, క నీళ్ళెత్తుకెళ్తున్న ఒదినలా ఉంటుందనీ గుర్తు. చిన్నప్పుడు పంతులుగారు నేర్పిన ఓ పాట ఒక్కడే ఉన్నప్పుడు పాడుతూ ఉంటాడు.

"అమ్మకు బొమ్మకు మ వత్తు
అక్కకు చుక్కకు క వత్తు
సిగ్గుకు మొగ్గకు గ వత్తు
అవ్వకు బువ్వకు వ వత్తు"

ఆ వత్తులన్నీ ఇంకా తలలో ఉన్నాయ్. ఇప్పటిదాకా చదువుకుంటే ఇంకెన్ని వచ్చేయో కదా అనుకుంటాడు రాము.

'తల తాకట్టుపెట్టయినా డబ్బుతేవాలి' అనే మాటలు విన్నాడు. తాకట్టన్నాకాదు తన తల సొంతం అమ్మేశాడు అయ్య. కావాలంటే ఎన్ని



పనులైనా చేసి పెడతాను కదా 'నా తలెందుకు అమ్మాలి'. అనుకున్నాడు రాము అరుగు దిగుతూ.

తమ్ముడు పుస్తకం ముందు పెట్టుకుని 'బొమ్మొస్తదా రాదా... బొమ్మొస్తదా రాదా' అంటూ పేజీలు తిప్పుతున్నాడు.

చెల్లి 'ఒస్తది.. ఒస్తది..' అని అరిచింది. 'ఏదీ రాలేదుగా'.

'ఆ... పట్టు గుద్దు గుద్దు పందెం' అని లేచాడు. చెల్లి అరుగుదిగి పరుగెత్తింది. వాడు వెమ్మట పడ్డాడు. కళ్ళాపి వేసిన వాకిట్లో జారిపడింది పిల్ల. నుదుటిమీద దెబ్బ తగిలి రక్తం చిమ్మింది. 'గ్యా' అని ఏడుపు మొదలుపెట్టింది. వాడు దానిచుట్టూ తిరిగి

కళ్ళెవరి కిచ్చావు కాకెత్తుకెళ్ళిందా?

తల ఎవరికిచ్చావు తాకట్టుపెట్టావా?

అని పాడుతూ గేలి చేస్తున్నాడు. గిన్నెలు తోముతున్న అమ్మ అలాగే పరుగెత్తుక వచ్చి చెల్లిని వాటేసుకుంది. 'నా తల్లిగా ఊరుకో పొద్దున్నే ఆటలేంటే' అని బుగ్గలు నిమిరి ఓదార్చింది. అమ్మ ఓదారుస్తున్న కొద్దీ దానేడుపు ఎక్కువైంది. గిన్నెలు తోముతూ వచ్చిన అమ్మ చేతుల నిండా మసి. ఆ మసి చెల్లిముఖం నిండా అంటుకుంది. అది చూసి

ఇలాగే ఓదార్చేది కదా! అనుకున్నాడు.

ఒకసారి బండెడ్లకు నీళ్ళు పెట్టడానికి చెరువుకు తీసుకెళ్ళాడు. అటూ ఇటూ పోతాయేమోనని పగ్గాలు చేతికి చుట్టి పట్టుకున్నాడు. దారిలో దాపటెద్దు ఎందుకో బెదిరి పక్కకు పరుగెత్తింది. చేతికి పగ్గాలు చుట్టు కోవడం వల్ల దాని విసురుకు పడిపోయాడు. అదలాగే కొంతదూరం ఈడ్చు కెళ్ళింది. అప్పుడు తన ఒళ్ళంతా గీసుకుపోయింది. అప్పుడమ్మ తన దగ్గరలేదు. ఎవరూలేరు. తననెవరు ఓదార్చారు? అమ్మగారు ఒంటికి రాసుకోమని ఏదో మందిచ్చింది. మందు బిళ్ళ కూడా ఇచ్చింది. కాని అమ్మలాగ చేతిలో పని వదిలేసి పరుగెత్తుకు రాదు కదా? రాముా కళ్ళల్లోకి నీళ్ళొచ్చాయి.

ఈ ఇల్లూ వాకిలి, చెరువుగాలి, చెల్లీ తమ్ముళ్ళ జగడాలు. అమ్మమీద అలక, అయ్య తిట్లు ఇవన్నీ తనవి. తనక్కావాలి. కాని లేవు. ఎందుకని; ఎవరు లాగేసుకున్నారు ఇవన్నీ. రేపే అయ్‌గారితో ఆవూరు వెళ్ళాలి. అక్కడ టి.వి.లో చూసిన మరమనిషిలా పనులు చెయ్యాలి. పనులు మాత్రం చెయ్యాలి. మాట్లాడగూడదు. నవ్వొస్తే నవ్వగూడదు. ఏడుపొస్తే ఏడవగూడదు. కోపమొస్తే ఉహు అసలు కోపమే రాగూడదు. నిద్రవస్తే పడుకోగూడదు. పక్కింటి వాళ్ళు పిలిచినా పలకకూడదు. వాళ్ళ పని వాళ్ళతో ఊసులాడగూడదు. ఇంకా... ఇంకా.. ఎన్నో చేయగూడదు. ఎన్నాళ్ళిలా? అనుకున్నాడు రాము. ఇవన్నీ అమ్మకు చెప్పి, అయ్యని బతిమాలి, ఎలాగైనా వాళ్ళను ఒప్పించి ఇక్కడే ఉండిపోవా లనుకున్నాడు. కాని నిన్న సాయంతం అయ్య వాళ్ళ దగ్గర్నుంచే డబ్బు తెచ్చుకున్నాడు. అంటే ఇంకో ఏడాది పాటు తనని మళ్ళీ అమ్మేశాడు. అమ్మ ఉండమనొచ్చుకదా! ఎందుకలా ఊరుకుంటుంది? అనుకున్నాడు రాము.

ఏదో పదిరోజులుండి వెళ్తాడని ఎంతో ప్రేమగా చూస్తున్నారు. ఏమన్నా అంటే ఇది కూడా ఉండదు. ఇంక ఇంటికి తీసుకురారు. రాముా కళ్ళల్లో నీళ్ళు తిరిగినై. తెల్లటి వెలుగు ఎర్రటి వేడి గా మారింది. కుచ్చుతోక ఎత్తుకుని ఉడుత ఒకటి హడావిడిగా చెట్టుకొమ్మలమీద పరుగులుపెడు తోంది. రంగు రంగుల రెక్కలు షోగ్గా ఊపుకుంటూ సీతాకోకచిలక పూలమీద పెత్తనం చేస్తోంది. బుజ్జి బుజ్జి కోడిపిల్లలు కిక్కీ కిక్కీ కిక్కిక్కీ అని అరుస్తూ వాకిట్లో రంగుల ఊలు బంతుల్లా దొర్లుతున్నాయి. చిన్న అలికిడైతే చాలు రెక్కల గొడుగును విప్పుకుని

## బంతులు కావడం కన్నా...

ఆయుధమే మతమై
మతమే ఆయుధమై
మనుషుల్ని బూడిద రాశుల్ని చేస్తుంటే
అహంకారమూ మౌఢ్యమూ
అన్నదమ్ములై
మూలిగే నక్కల మీద తాటిపండ్లు
రాలుస్తుంటే
కనిపించని వాడిమీద
కనిపించని వాళ్ళమీద నెపంపెట్టి
బతకాల్సిన మనుషుల్ని చింతకాయల్లా
రాల్చేస్తుంటే
దాచుకున్న ఆయుధాలు
దాగివున్న నమ్మకాలు
చెట్టపట్టాలేసుకుని
నూరేళ్ళ బతుకును మూణ్ణాళ్ళ ముచ్చట
చేసేస్తుంటే
భూగోళం మీది జనమంతా
బతుకు కోసం యుద్ధం చేయాల్సిందే
నేనెందుకు చావాలన్న ప్రశ్నతో
ఆయుధోన్మాదాల్ని ఛేదించాల్సిందే
పాలకుల క్రీడలకు బంతులు కావడం కన్నా
బతుకు యుద్ధంలో చావడం మిన్న.

**-రాచపాళెం చంద్రశేఖరరెడ్డి**

తమ్ముడు మరింత నవ్వుతున్నాడు. ఆ నవ్వు చూసి అది మరీ ఏడుస్తోంది.

"నోరు ముయ్యి సచ్చినోడా! అదేడుస్తుంటే నవుతావేంట్రా?" అని అమ్మ కసురుకుంది.

ఆ సిగ్గూ సంకోచం లేని ఒళ్ళిరుపు నవ్వూ - నిర్భయంగా నోరు తెరుచుకుని ఏడ్చే ఏడుపూ అణచి పెట్టాల్సిన అవసరం లేకుండా బడ బడా దొర్లి వచ్చే కోపమూ - ఆ మూడూ వికృత వేషంతో రాముా చుట్టూ తిరిగి గంతులేస్తున్నాయి. రాముా కళ్ళార్పకుండా వాళ్ళను చూస్తున్నాడు. అక్కడ అయ్‌గారి గొడ్లపాకలో తనెన్నిసార్లు కుళ్ళికుళ్ళి ఏడ్చాడు! పాపం అమ్మకు వినబడలేదు. వినబడితే



కో... కో కొక్కో అని పరుగున వచ్చేస్తోంది కోడిపెట్ట. చెల్లాచెదురుగా ఉన్న పిల్లలన్నీ పరుగు పరుగున తల్లి పొదుగులో ఒదిగిపోతున్నాయి. ఇవన్నీ రామూ ఊహ తెలిసినప్పటి నుంచీ చూస్తూ ఉన్నవే అయినా... ఈరోజు వాటన్నింటి మీదా అంతులేని అసూయగా ఉంది. ఆరోజంతా ఎవరితో మాట్లాడలేదు రాము. భోజనం చేయలేదు. అమ్మ మరీ మరీ అడిగితే గోపాలం ఇంట్లో తిన్నానని చెప్పాడు. అయ్‌గారు కబురు పంపారు. పొద్దున్నే ఆరుగంటలకే ఊరెళ్ళాలి రమ్మని.

అరుగుమీద పడుకున్న రామూని లేపడానికి ఐదింటికే వచ్చింది వాళ్ళమ్మ. అక్కడ రామూ లేడు. అయ్‌గారింటికి వెళ్ళాడేమో అని అక్కడికి వెళ్ళారు. అక్కడా లేడు. అందరూ తలోవైపుకీ వెతకడానికి వెళ్ళారు. అయితే వాళ్ళమ్మకు తెలుసు వాడెక్కడెక్కడుంటాడో. వాడి ప్రతి ఆలోచనా ఆమె చదివింది. కాని ఎరగనట్టూరుకుంది. అందుకే ఆ కళ్ళల్లో తడి.

ఆ పసివాడిపుడు ఈ జనారణ్యంలోని ఏ హోటల్లో ఎంగిలాకులు తీస్తూ కప్పులూ గ్లాసులూ కడుగుతున్నాడో, ఏ ఫ్యాక్టరీలో తలకు మించిన బరువుల క్రింద కృంగిపోతున్నాడో లేదా ఎక్కడ ఏ పశువుల పాకలో వాటితో సమంగా బతుకు తున్నడో ఎవరికి తెలుసు. రామూని ఎవరు మాత్రం ఎలా గుర్తించగలరు. అదీ ఇదీ కాక... ఏ చెరువు నీటిలోనో ఏ కొండ లోయలోనో, ఏ రైలు పట్టాలమీదనో వాడు స్వేచ్ఛా 'జీవి' కాలేదు కదా? ఏమో! ఆరని కుంపటి ఒకటి అమ్మ గుండెలో అంటుకుంది. ఆ సెగ ఆమెను నిరంతరం కాలు స్తుంది. అలా కాలుతూ ఆమె ఓ కల కంటుంది. తన కొడుకెక్కడో కష్టపడి పనిచేసు కుంటూ హాయిగా తలమ్ముకోకుండా, స్వేచ్ఛగా ఉన్నట్టు.

★